# దారితప్పిన దేవత

హిందీమూలం శ్రీ అజ్ఞేయ

పి. నాగరాజరావు



ఇన్ని రోజులు ఆలోచించాక కూడ ఆమె మనిషా రాక్షసా అన్నది అర్థం చేసుకోలేక పోయాను. ఆరోజు జరిగిన సంఘటన కలకాదని, నిజమేననూనిడ విశ్వాసం కలగటంలేదు. కాని గోడమీది విరిగిన కత్తిచూస్తే ఆ సంఘటన జరిగిందేనని సత్యమేనని ఒప్పుకోవాల్సి వస్తుంది. కాని ఆమె మనిషా రాక్షసా? నిర్ణయించలేక పోతున్నాను.

ఆమె లావణ్యవతి. ఆమె ముఖంమీద సౌందర్య కాంతివుంది. పెదాలమీద చిరునవ్వు. ఆ చిరునవ్వులో ఆలోచన. కాని ఆమెకళ్ళు ... వాటిలో ప్రేమ, ప్రసన్నత, కరుణ, వ్యధలేదు. ఉన్నదొకటె - భయంకరమైన జ్వాల, మనిషి కళ్ళలో ఇలాంటి మంటలు ఉంటాయా అన్నది విశ్వసించలేకపోతున్నా. కాని ఈ రోజు సంవత్సరం గడిచిపోయినప్పటికి ఆమె కళ్ళే ఎదుట కనబడతాయి. ఆమె రూపం, మాటలు ఏమీ గుర్తువుండవు. కేవలం ఆ మండే కళ్ళు చీకటిలో చూసిన ప్రతిచోట స్ఫటికమణిలా, శుక్రనక్షత్రంలా నన్ను తదేకంగా చూస్తుంటాయి.

నేను భావుకుడిని కాను పాతఫ్యాషన్‌కు చెందిన మామూలు మనిషిని. ఈ ప్యారిస్ నగరంలో నాజీవితానికి ఆధారం నా చరిత్రాధ్యాపకుని పదవి. సినిమా అన్నా, థియేటర్ అన్నా ఇష్టంలేదు. కవిత్వమన్నా ఇష్టంలేదు. దేశదేశాల్లో జరిగిన విప్లవాలను గురించి చదవడమే నా వినోదం. రెండు మూడుసార్లు ఈ విషయం మీద ఉపన్యాసాలు కూడ ఇచ్చాను. అంతకంటే ఏం చెయ్యలేకపోయాను. ఎందుకంటె ఇది విదేశం. చదవడం విసుగనిపిస్తే ప్రాచీన అస్త్ర శస్త్రాలను సేకరించడంలో మునిగిపోతాను. చాల శ్రమపడి పెద్ద సంగ్రహాలయాన్ని కూర్చాను. పీటర్ చక్రవర్తి ఏకత్తితో తన ప్రియురాండ్రను చంపాడో దానిపిడి నా దగ్గరుంది. కేథరయిన్ తనకొడుక్కు విషమిచ్చిన పాత్రలో ఓ భాగం, ఏ సందులో ఒక అజ్ఞాతస్త్రీ ఆర్క్‌ఏంజిల్ గవర్నర్‌ను చంపిందో దాని ఖాళీతూటా, ఏ గుర్రమెక్కి నెపోలియన్ మాస్కోనుండి పారిపోయాడో దాని ఒక నాడా, నెపోలియన్ జాకెట్ బటన్ నా సంగ్రహాలయంలో ఉన్నాయి. ఇటువంటిది పారిస్‌లో రెండోది లేదు. బహుశా మాస్కోలో కూడా లేదేమో!

చెప్పదలచిన విషయం మరచాను. అవును! నేను భావుకుణ్ణి కాదు. విప్లవసాహిత్యం చదవటం, వస్తుసేకరణ వరకే నా అభిరుచి. అక్కడి ఇక్కడి సంగతులు తెలియవు. అయినా ఆరోజు జరిగిన సంఘటన, ఉద్యానవనంలో పెనుగాలి లేచినట్టు నా ప్రశాంత జీవితంలో అల్లకల్లోలం లేపింది ఆ రోజునుండి నాలో ఏదో తెలియని అశాంతి చేరుకొంది ఆ విరిగిన కత్తిమీద దృష్టిపడినప్పుడంతా ఒక గంభీరమైన ధ్వని నా చెవుల్లో వినబడుతుంది - దీపం ఆరిపోతుంది. పొగలేస్తుంది. కాని మన విశాల దేశంలో ఆకలితో, ఆశ్రయం లేకుండా మంచుసెలఎద ఎన్నో రైతుకుటుంబాలు తమ భాగ్యాన్ని తిట్టుకుంటున్నాయ్. వారి హృదయాలలోని చివరి ఆశాజ్యోతి ఆరిపోతే ఒక్క నిట్టూర్పు కూడా రాదు. ఎంతకాలం ఆ బూడిద అలా పడివుంటుందో తెలియదు. కాని భవిష్యత్తులో ఏదైన ఒకరోజు భయంకరమైన గాలివీస్తే ఆ బూడిదనుంచి అగ్నికణాలు బయల్దేరతాయి. ఆ జ్వాల - ఆపలేని ఆ జ్వాల - ఏవైపు వ్యాపిస్తుందో ఎవర్ని భస్మం చేస్తుందో ఏ ప్రాంతాలను నాశనం చేస్తుందో, ఏ నగరాల గౌరవాన్ని అణిచివేస్తుందో ఎవరికి తెలుసు?" నా వళ్ళు జలదరిస్తుంది. మంత్రముగ్ధునిలా నిశ్చేష్టుడై ఆ రోజు జరిగిన సంఘటన గురించి ఆలోచిస్తున్నాను...

రాత్రి ఎనిమిది గంటలు. మాస్కోలో నా గది. నేను దీపం వెలుతురులో రాసుకుంటున్నాను. దగ్గర మేజామీద ఎంగిలి పాత్రలు అక్కడక్కడ గోడమీద నేను సేకరించిన వస్తువులు. బయట జోరుగా వర్షం కురుస్తూవుంది. పై కప్పుమీద శబ్దంవల్ల వడగళ్ళుకూడ పడుతున్నట్లు తెలుస్తోంది ఆ చలిలో బయటకుచూసే శక్తిలేదు మరుసటి రోజు చదవడానికి 'సఫల క్రాంతి' గురించి వ్యాసం రాస్తున్నా. 'సఫల క్రాంతి' అంటే ఏమిటి? అసంఖ్యాక సఫల జీవితాల, విఫల ప్రయత్నాల, అనేక విస్మృత ఆహుతుల అశాంతి పూర్ణమయినకాని శాంతి జనకమైన ఫలితం సఫల క్రాంతి (ఆ రోజుల్లో నేను మాస్కోలో ఒక పాఠశాలలో అధ్యాపకుడిగా వుండేవాడిని. విప్లవ సాహిత్యం చదవడంలో, పాఠాలు చెప్పడంలో నా సమయం గడిచిపోయేది విప్లవం అంటే అర్థం నాకు తెలుసో, తెలియదో చెప్పలేను. కాని ఈ రోజు విప్లవం అంటే నాకు తెలియదనే తెలుసుకొన్నాను.)

బయట ఎవరో తలుపు తట్టారు హఠాత్తుగా. నేను 'రావచ్చు' అని వ్రాసుకోవడంలో మునిగిపోయాను. తలుపు తెరచుకొంది మూయబడింది. వర్షం ధ్వని, గదిలో నిశ్శబ్దం, నేను ఆశ్చర్యంతో కళ్ళు పైకి ఎత్తాను. అలాగే వుండిపోయాను. లావైన ఓవర్ కోటు, తలమీద బొచ్చు టోపీ. మెడకు ఎర్ర రుమాలు, తలుపు దగ్గర ఓ స్త్రీ నిల్చుని, నావైపే చూస్తూవుంది. బట్టలు తడిసివున్నాయ్. ఆమె టోపీకో రెండు మూడు వడగళ్ళు మోకాలిదాకవచ్చే మొరటుబూట్లవిండా బురద టోపీ, రుమాలువల్ల ఆమె ముఖం కొద్దిగానే కనబడుతూ వుంది దాచినా ఆమెసౌందర్యం ఆకర్షణ తెలిసిపోతు వుంది ఆమె కళ్ళు కనబడటంలేదు. ఆమె పలుచని పెదవులు చూస్తే మెరుపుతీగ లాంటి చాంచల్యం, పిడుగులాంటి కాఠిన్యం ఉన్నట్టు తోచింది ఓ క్షణం వరకు ఆమెనే చూస్తున్నా. ఆమె ఏమీ మాట్లాడలేదు. నేనే మౌనాన్ని భంగంచేశాను. "చెప్పండి ఏమి ఆజ్ఞ?" జవాబులేదు. మళ్ళీ అడిగాను - 'మీ పేరు తెలుసుకోవచ్చా?" ఆమె ప్రతి మాట తూచినట్టు మాట్లాడింది - విప్లవకారులంటె మీకు సానుభూతి ఉన్నట్లు విన్నాను ఉపన్యాసాలు కూడ ఇస్తారని విన్నా. ఈ సానుభూతి ఆశతోనే మీ వద్దకు వచ్చాను."

నేను పనికి పోయాను. నేను విప్లవకారుల పట్ల సానుభూతి చూపుతానన్నది వారికి కూడా తెల్సిపోయిందే! వారికి నాకు భేదమేమి మాస్కో ని.ఐ.డి కాదుకదా! నా ఉద్యోగం... ఇక సైబీరియాలో చచ్చేంత వరకు ... ఈమె నిజంగా గూఢచారిణి అయితే ఈ స్థితిలో ఎందుకు వస్తుంది? ఇట్లా ఎందుకు మాట్లాడుతుంది! గూఢచారిణి అయితే నమ్మకం కలిగిస్తుంది ఇదికూడా ఓ పద్ధతేమో· జాగ్రత్తగా మాటాడాలి."

"మీరు ఏమి చెబుతున్నారో స్పష్టంగా చెప్పండి మీ అభిప్రాయం అర్థంకాలేదు"

'నేను విప్లవకారిణి. నాకు ఇప్పుడు కొంత డబ్బు కావాలి ఇవ్వగలరా?' అంది.

ఎందుకు?"

జవాబియ్యాలో, అక్కరలేదో అని కొంత అసమంజసంలో పడింది తర్వాత మెల్లిగా ఓవర్ కోట్ బటన్ విప్పి లోపలి నుండి ఒక కత్తి - రక్తంలో ఎర్రబడిన కత్తి - తీసింది. ఈ సమయంలో ఒక్క క్షణం కూడా నా వైపునుంచి దృష్టి మరల్చలేదు

నా మనస్సులోని ఆలోచనలు ఆమెను తెలుస్తున్నట్టు గ్రహించాను. ముగ్ధుడనై చూస్తున్న.

ఇది చూశావా? ఇది ఎవరి రక్తమో తెలుసా· కల్నల్ గోరోవస్కీది వాడి శవం వాడి కారులో పడివుంది." అంది.

'ఎప్పుడు?' ఆశ్చర్యంతో అడిగాను.

ఇప్పుడే ఓ గంటకూడ కాలేదు. ఈ చేతులతోనే వాడి కత్తితోనే వాడిని పొడిచేశాను. నీవు ఎందుకని అడుగవచ్చు స్త్రీ ఎంత భయంకరంగా పగ తీర్చుకొంటుందీ నీకు తెలియదు."

"నీవు ఇక్కడికెందుకు వచ్చావు?"

"నాకు డబ్బుకావాలి. మాస్కోనుండి పారిపోయేందుకు."

"నేను నీకు సహాయం చెయ్యలేను. నీవుహంతకురాలివి"

నా నుండి ఈ జవాబు వస్తుందనుకోలేదు అందుకే ఒక్కసారి స్తంభించింది. వెంటనే నెమ్మదిగా జీవంలేని నవ్వు నవ్వుతూ అంది "ఇంతే ఇంతవరకే నన్నమాట నీ సానుభూతి ఈ క్రాంతివాదంకోసమేనా నీవు ఉపన్యాసాలు ఇవ్వడం ఇదేనా చరిత్ర ఫలితం?"

"నేను విప్లవవాదిని. కాని హంతకుడినికాను ఈ హత్యలతో దేశానికి హానే కలుగుతుందికాని లాభం ఉండదు ప్రభుత్వం వత్తిడి తెస్తుంది. మార్షల్‌లా విధిస్తుంది. ఉరిశిక్షలు పడతాయి. వీటివల్ల మనకేం లాభం?"

"అయితే విప్లవం అంటే బొమ్మలాట అనుకొన్నావా?'

అంటూ నా వద్దకువచ్చి నిలబడి టేబుల్ మీద కాగితాలు చూస్తూ అంది. ఇదేమిటి సఫలక్రాంతి ... అసంఖ్యాక...ఫలితం...' ఆమె నవ్వింది ... "నీ సఫల, క్రాంతి'

"విప్లవం కోసం ఏమి బలికావాలో నీకు తెలుసా?' నేను జవాబియ్య లేకపోయాను.

ఆమె నా వ్యాసం చదువుతుంటె సిగ్గయింది

ఆమె మళ్ళీఅంది "నిన్ను నీవు విప్లవకారుడవనుకొంటున్నావు- 'మమ్మల్ని మేము విప్లవకారు లనుకొంటున్నాం. కాని మన ఆదర్శాలలో ఎంత భేదం వుందీ! స్వాతంత్ర్యం పేరుతో ప్రపంచాన్ని జయించి పాలించాలని నీవు అనుకొంటున్నావు. కాని మేము మా హృదయాలను ప్రపంచాన్నే ఇముడ్చుకొనేంత విశాలం చేయాలని ప్రయత్నిస్తున్నాం!"

నేను ఏ విప్లవంలో పాల్గొనలేదు విప్లవం గురించి లెక్చర్లివ్వడం తప్పించి మరేం చేయలేదు కాని ఆమె నా సిద్ధాంతాలను విమర్శిస్తుంటే ఊరకుండలేక పోయాను.

'నీవు అసత్యం చెపుతున్నావు. నేను నిజమైన సామ్యవాదిని. ప్రపంచంలో సామ్యం ఉండాలి పాలకులు పాలితులు భేదం నశించాలి ఇదే నాకోరిక కాని ఈ విధంగా హత్యలతో అది సిద్ధించదు నీవు చెప్పేదే విప్లవమని, అందుకోసం హత్యలు చేయాలంటె ఆ విప్లవాన్ని వ్యతిరేకిస్తాను, దాన్ని ఆపే ప్రయత్నం చేస్తా. అందుకోసం నా ప్రాణాలుకూడ

'విప్లవాన్ని నిరోధించగలవా? సూర్యుడు ఉదయిస్తున్నాడు. సూర్యుణ్ణి ఆపగలవా? సముద్రంలో ప్రళయ తరంగాలు లేస్తాయి. వాటిని ఆపగలవా? అగ్ని పర్వతం బ్రద్దలవుతుంది. భూమి కంపిస్తుంది ఆపగలవా? విప్లవం సూర్యునికంటే కాంతివంతమైనది ప్రళయంకన్నా, భూకంపంకన్నా భయంకరం, జ్వాలకన్నా జ్వలించేది ఏం దాన్ని ఆపగలవా?'

"బహుశా ఆపలేను. కాని నా కర్తవ్యం పూర్తి చేస్తాను"

'ఏమిటి నీ కర్తవ్యం ఉపన్యాసాలుదంచడమా·

'దేశంలో నా ఆలోచనలకు నిదర్శనం - అహింసాత్మక విప్లవ ప్రచారం

'అహింసాత్మక విప్లవ ప్రచారం!! ఆకలిగొన్నవారిలో, నగ్నంగా ఉండేవారిలో — విట్టూర్పు విడవకుండా చావండి. రష్యాలోని భయంకరమైన చలిలో మంచు అడుగున అణిగిపోండి కానీ మీశవం మాత్రం ఏ సజ్జనుడి మార్గంలో పడకుండ జాగ్రత్త పడండి. అని చెప దమేనా? లేక ఏద్చే పిల్లలతో—' అమ్మగుండెలపైపు చూడకండి. బయటకువెళ్ళి రాళ్ళు, మట్టి తినండి. అత్యాచార శాసకులు మిమ్మల్ని చూసి మనసులో నవ్వుకొంటారు. అని అనడమేనా? నీ అహింస చాటున పేదల రక్తం పిల్చేస్తారు. ఇదేనా నీవు గర్వపడి అభిమానించే అహింసాత్మక విప్లవం?'

'పాలకులు అత్యాచారాలు చేస్తే వారికి వ్యతిరేకంగా ఉద్యమం లేవదీయడం మన ధర్మం" అన్నా.

"ధర్మం! నీవు బడిపంతులు పదవికోసం అమ్ముకొన్నదేనా ధర్మం. చరిత్రలో ధర్మంపేరుతో అబద్ధాలు చెప్పడమేనా?

'వ్యక్తిగతమైన విమర్శలతో లాభం లేదు మీరు మాత్రం ఏం త్యాగం చేశారని నేను కూడ అడగగలను. ఒక మనిషిని చంపి పారిపోయి వచ్చావు. అదేగా?" నేను కోపంగా అడిగాను

ఆమెమీద కోపం వచ్చింది కాని ఆమె కత్తితీసి నా ముందు చాముండేశ్వరిలా నిల్చున్న తీరు చూసి బయటకు పంపించడానికి ధైర్యం చాలలేదు ప్రశ్న అడిగి ఆమెను చూస్తున్న. ఆమె నా వైపునుండి దృష్టి మరలిస్తుందని, నా ప్రశ్నకు జవాబియ్యడంలో భయ పడుతుందని, నా మీద కోపం వస్తుందని అనుకొని ఆశపడ్డా. కాని ఇవేవి జరగలేదు.

ఆమె పేపర్లు జరిపి టేబుల్‌మీద ఓ వైపు కూచుంది కత్తిమొన నావైపుపెట్టి అంది- 'నేను ఏం చేశానో వింటావా? నేను త్యాగం ఏమీ చేయలేదు కాని నేను చూచింది చాల ఎక్కువ నాకింకా సమయముంది ఇప్పుడీ గోరోవస్కీ సంగతి తెలిసి ఉండదు వింటావా'

'విని ఏం చేయాలి?" మొదట అనుకొన్నా ఇంకా వ్యాసం రాయాలి రేపు స్కూలుకుపోవాలి, పైగా పోలీసులు ..వెళ్ళిపొమ్మని చెబుదామనుకున్నా. కాని అణచలేని కుతూహలం లేచి పొయ్యిలో బొగ్గులు సరిచేసి ఓ కుర్చీని పొయ్యిముందువుంచా. వింటా ఆ కుర్చీమీద కూర్చో, చలి ఎక్కువగా వుంది ఆమె అక్కడే కూచొనివుంది నామాటలు విననట్టు కత్తి మాత్రం ఓపైపు ఉంచి, కొంచెం ముందుకు వంగి అగ్నివైపు చూడసాగింది. ఉలిక్కిపడి అంది.

'విను! నేను ఇంట్లో పడక కుర్చీమీద కూచుని, ఫ్యాక్టరీలో నలిగిపోయే శ్రమజీవులకోసం సామ్యవాదంమీద వ్యాసాలు రాయలేదు వేదికలెక్కి రైతులకు మాటలతో స్వాతంత్ర్య యుద్ధాన్ని గురించిన ఎండమావులు చూపలేదు. నేను ఇంటిని, తల్లిదండ్రులను భర్తను సైతం వదిలేసి దెబ్బలు తిన్నాను. నా సౌభాగ్యాన్ని అమ్ముకొని నా విశ్వాసాలను రక్షించుకొన్నా, అధికారంకోసం నా తండ్రిని హత్యచేశాను. ఇంకా ... ఇంకా .. నా ఈ స్త్రీ రూపాన్ని అమ్మి దేశంకోసం భిక్షం ఎత్తాను. ఈ రోజు మళ్ళీ భిక్షం అడిగేందుకు వచ్చాను."

'ఎవరినుండి?' అకస్మాత్తుగా అన్నా.

ఈ ప్రశ్నతో ఆమె ఆలోచనల గొలుసు తెగిపోయింది,

కత్తివైపు చూస్తూ - 'మళ్ళీచెబుతా అదే నా చివరి త్యాగంకథ' అంది

'విశ్వాసం - అధికారం - తండ్రి - హత్య నాకేం అర్థంకాలేదు

'మానాన్న పీటర్స్‌బర్గ్‌లో పోలీస్ ఆఫీసరు. నా భర్తకూడ అదే ప్రభుత్వశాఖలో ఉద్యోగి. మా కుటుంబంలో, మా వంశంలో నేనొక్కదాన్నే విప్లవఆహ్వానం విన్నదాన్ని. కాని ఎంతవిరోధాన్ని ఎదిరించాల్సి వచ్చిందని మొట్టమొదట నేను విప్లవ సమితిలో చేరినపుడు అందరూ నన్ను అనుమానించారు. నా తండ్రి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో, నా భర్త అదే విభాగంలో పనిచేస్తున్నట్టు ఏ అజ్ఞాత శత్రువు చెప్పాడో తెలియదు. ఈమెఉంటే నాశనం తప్ప ఇంకేం ఉంటుంది అనుకొన్నారు. ఇంత మంచికోరిక ఉన్నాకూడ నేను వెలివేయబడినట్టు గమనించాను. నా భర్తకుకూడ నా వృత్తి తెలిసిపోయింది. ఫలితం ఒకరోజు చెప్పాపెట్టకుండా ఇంటినుండి వచ్చేశాను. ఆయనకు (భర్త)కూడ ఉద్యోగం ఊడుతుందన్న భయం నన్ను పరీక్షించాలన్నారు. భర్తను వదిలివచ్చినప్పటికి సన్యాసినిగా

చేర్చుకోలేదు. పరీక్ష-ఎంత భయంకరమైన పరీక్ష."

క్షణం కిటికీవంక చూచి, మళ్ళీ ప్రారంభించింది.

"నేను, నలుగురువ్యక్తులు పిస్తోళ్ళుతీసుకొని నికోలస్ పార్కులో కూచున్నాం. ఆరోజు పీటర్స్ బర్గ్ పోలీసులు ఇద్దరు ఖైదీలను తీసుకొని వెళుతున్నట్టు తెలిసింది. ఆ పోలీసులనుండి వారిని (ఖైదీలను) విడిపించడమే మాకు ఒప్పగించారు. అదే నాకు పరీక్ష... రాత్రివరకు అక్కడేవున్నాం. దాదాపు తొమ్మిది గంటలయింది. పోలీసు బూట్ల చప్పుడు వినిపించింది. మేము జాగ్రత్తపడ్డాం

'ఎవరు కూచున్నది?' ఎవరో అడిగారు మేము జవాబు ఇయ్యలేదు. గుళ్ళవర్షం కురిసింది రెండు నిముషాలలో అంతా తేలిపోయింది. మేము ఖైదీలను విడిపించుకొని పార్కునుండి బయటపడ్డాం."

నేను ఏదేకంగా వింటుండడం గమనించింది. ఇటువంటికథ నేను వినను లేదు - ఎప్పుడు చదవనూలేదు. వ్యాకులతతో అడిగాను.'తరువాత'?

"ఆ ఖైదీలను తీసుకుపోయే ఆఫీసర్ మానాన్న అని రెండోరోజు మాస్కోలో పత్రికలో చదివాను" ఆ చిన్నగదిలో నిశ్శబ్దం వ్యాపించింది, వర్షం ఇంకా కురుస్తూనేవుంది. నేను కప్పుపైన పడే వడగళ్ళను లెక్కపెట్టే ప్రయత్నం చేస్తున్నా.

"ఇంకా వింటావా?" అడిగింది. నేను తల వంచి అన్నా.

"నేను మీకు అన్యాయం చేశాను నిజం చెప్పాలంటే ఇంకా ఎక్కువ త్యాగాలు చేయ్యాల్సి వస్తుంది మీకు. నేను ఇంతవరకు తెలుసుకోలేక పోయాను."

"నిజం! ఇవి స్వాభావికమే! ఒక్కవ్యక్తి బాధను దుఃఖాన్ని అర్థం చేసుకోగలం. సానుభూతి చూపగలం. కాని జాతి దేశం ఎంత పెద్దది? దీని బాధతో, వ్యధతో అసంఖ్యాకులు ఒక్కసారి బాధపడతారు. ఈ విశాలంవల్ల వ్యధ ఎక్కడుంది అసలు ఉందో లేదోకూడ తెలుసుకోలేక పోతాం"

"నీవు చెప్పేది నిజం! మీరు ఇంకా దుఃఖం పొందాల్సి వుంటుంది. కాని అకారణంగా దుఃఖం బాధ పొందడం బుద్ధిమంతతనంకాదు' అన్నా.

"మా దుఃఖం ప్రసవవేదనలాంటిది దీని తరువాతే విప్లవం జన్మిస్తుంది. ఇది లేకుండా విప్లవం తేవడానికి ప్రయత్నించడం హాస్యాస్పదం."

"కాని ప్రతి ఉద్యమం ఒక స్థిరమైన మార్గంలోనే కొనసాగుతుంది. అలాగే పెరిగిపోను."

"విప్లవం ఉద్యమం కాదు."

"ఉద్ధరించడానికి ఆదర్శం ఉండాలి."

"విప్లవం ఉద్ధరణ కాదు"

"కాకపోతే సరేలే! మార్పే సరి. కాని మార్పుకు ధ్యేయం వుంటుంది.

"విప్లవం మార్పుకాదు."

"అయితే మరి విప్లవమంటే ఏమిటి?" అడుగుదామనుకొన్నా.కాని అడగకుండా ఆమెనే చూస్తున్నా. ఆమే స్వయంగా అంది. - 'విప్లవం ఉద్యమం - ఉద్ధరణ - పరివర్తనకాదు విప్లవం విశ్వాసాలను, పరంపరలను, కానూన్ని, ఆలోచనాపరశక్తి నాశనం చేసే ప్రేర్పివేత. దీనికి ఆదర్శం లేదు. ధ్యేయం

# అసమర్థుని కోరికలు

**— పురాణం రామచంద్ర**

ఉన్న రోజు లేమి గూర్చి
ఎన్నడు తలపోయలే
లేమి తిష్ఠ వేసినపుడు, క
లిమి నాటి తలపులే
కూర్చుని తిన్నా తరగని
గుట్టలుగా ఐశ్వర్యం ...
వద్దంటున్నా వీడని
హోదాగల అధికారం ...
బ్రతుకంతా మధురమైన
బ్రతుకులోని చేదు మరిచి ...
కాలు మీద కాలు వేసి
కులుకు రోజు తనదైయె ...
గ్రహశాంతులు వి
గ్రహ పూజలు చేస్తే ...

తిన్నగ వచ్చే అదృష్టం
తననే వరించి వస్తే ...
కంటినిండు నెలతుల్లు
ఇంటి నిండ నౌకర్లు
కాలుక్రింద ఆనించక
కారులోన ప్రయాణాలు ...
"... ... ... ..."
అసమర్థుని కోరికలకు
అడ్డు తెరలు లేవులే!
వరాలిచ్చు దేవునికి
వేనవేలు మొక్కులే!

లేదు. విప్లవం దారిమార్పు. అది నాది. వినాశకరమైనది. మండించేది.'

ఇవన్నీ మాటలే! కవుల శబ్ద విన్యాసమే ఈ విప్లవం వల్ల మనకు లభించేదేమి?

ఆమె నవ్వ సాగింది. ' ఈ విప్లవం వల్ల ఏం లభిస్తుంది! ఏమీలేదు ఉన్నది కూడ బూడిదైపోతుంది విప్లవం వల్ల మనకేం వస్తుందన్న మాట మీద మన దృష్టి ఉండరాదు."

"ఎందుకు?" అడిగా.

'కుష్టురోగి డాక్టర్ వద్దకు వెళ్ళి నా రోగాన్ని పోగొట్టమనే అడుగుతాడు కాని ఈ రోగం పోగొడితే దీనికి బదులు నాకేం ఇస్తావు! అని అడగడు విప్లవం అన్నది మందు అది చేదుగానే వుంటుంది బాధిస్తుంది - మండిస్తుంది. ఇంతయినా అది మందే! రోగాన్ని తప్పక చంపేస్తుంది. కాని దీని తరువాత ఆరోగ్యం పొందాలంటే పథ్యం కావాలి అది ఇందులో వెదికితే నిరాశ కల్గుతుంది. అందుకని అసలు విప్లవమే దోషం అనడం మూర్ఖత అవుతుంది.

నేను నిరుత్తరుడై పోయాను ఊరికే ఆమె వంక చూస్తున్నా. కొంతసేపటికి అడిగా. 'ఓమాట అడగనా?'

"ఏమిటి?"

"నీపేరు?"

"ఎందుకు?"

"ఊరికే, కుతూహలంగావుంది."

"తండ్రి పెట్టినపేరు పెళ్ళయిన నాటినుండి పోయింది. భర్త పెట్టిన పేరు మరచి పోయాను. ప్రస్తుతం నాపేరు 'మెరియా ఇవానోవనా' కొంతసేపు ఎవరు మాట్లాడలేదు. నేను కత్తివైపు చూస్తూ అడిగా 'ఇది ఎట్లా జరిగింది'

ఆమె కన్నుల్లో నిద్రించిన జ్వాల మళ్ళీ జ్వలించింది 'తనచేతులవైపు చూచుకొంటూ."అది బీభత్సమైన కథ అంది మళ్ళీ తనలో తానే అనుకొంటునట్టు- లేదు లేదు రక్తం అయింది, కుతూహలంగా వున్నా నేను అడిగిన పట్టు పట్టలేదు ఈ కొంత సేపటిలోనే ఈ స్త్రీ (రాక్షసి?)తో ప్రార్థించడం, వినయం చూపడం, అర్థించడం వ్యర్థమని తెలుసుకొన్నా. ఈమెపైన వీటి ప్రభావంలేదు ఆమె స్వయంగా చెప్పుందన్న ఆశతో ఉన్నా. నా ఆశ నిరాశ కాలేదు నిప్పువైపు చూస్తూ నెమ్మదిగా అంది.

అయితేవిను. ఈరోజు చెబుతున్నది ఎప్పుడూ కూడ ఎవరికి చెప్పలేదు. ఇక చెప్పను కూడ నీ అడ్రసు తీసుకొని వచ్చినపుడు నీతో మాట్లాడే ఉద్దేశమే లేదు. డబ్బుతీసుకొని వెళ్ళే కోరికతోవచ్చా ఇప్పుడు. ఇప్పుడు నా ఉద్దేశం మారి పోయింది నాకు డబ్బు వద్దు నేను"

"ఎందుకు?"

'నేను నాపని పూర్తిచేసుకొని మాస్కోనుంచి పారిపోదామను కొన్నాను. కాని ఇప్పుడు పారిపోను'

"మరేం చేస్తావు?

[సశేషం]